

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 25 అక్టోబరు 2025 పేజీలు 8


ప్రమాద ఘటనలో మృతిచెందిన, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు

## అవసరమైన సహాయక చర్యలు

- బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులతో పాటు డ్రైవర్, క్లీనర్
- ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి
- జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్







**గద్వాల ప్రతినిధి సూర్యన్యూస్:** కర్నూలు బస్సు ప్రమాద బాధితులకు అవసరమైన సహాయక చర్యలు కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన లో మృతిచెందిన, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టినట్లు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి ప్రమాద ఘటన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాదు నుంచి బెంగళూరు బయలుదేరిన కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులతో పాటు డ్రైవర్, క్లీనర్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. వైద్య సిబ్బంది బస్సులోని మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. క్షతగాత్రులు కర్నూలు ప్రభుత్వాసుపత్రి తో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రిలోనూ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నివేదికను బట్టి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బస్సులో తెలంగాణ నుంచి 13 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 12 మంది, ఇతర రాష్ట్రాల నుంచి మిగతావారు ప్రయాణిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలిసిందన్నారు. కర్నూలు జిల్లా యంత్రాంగానికి జోగులాంబ

మిగతా 2లో

## క్యాన్సర్ వ్యాధి నివారణకు తగు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కోస్గి సూర్య న్యూస్:** క్యాన్సర్ వ్యాధిని గుర్తించి ఆదిలోనే అరికట్టాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఉచితక్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రారంభించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీఏపీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్‌రేఛాతీ, నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్‌ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిస్తున్నారని అన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని, ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా వారిలో 220 మహిళలు, 106 మంది పురుషులకు పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బసవతారకం ఇండో

మిగతా 2లో

## సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కుచ్‌కుల రాజేశ్ రెడ్డి





**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రం బీసీ కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచికుల్ల రాజేష్ రెడ్డి రూ.8 లక్షలు అంచనాతో చేపట్టిన సీసీ రోడ్డు పనికి భూమి పూజ చేశారు, అదేవిధంగా లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు, ఆరవ వార్డులో ఇటీవల మంజూరు చేసిన రూ. 10 లక్షలు వెచ్చించి నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాజీ సర్పంచ్ గౌరెడ్డిపల్లి సూర్య బాల గౌడ్, టీచర్ పర్వతాలు, మామిళ్ళపల్లి నరహరి కొమ్ము శేఖర్ మీరే శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మామిళ్ళపల్లిశారద తుమ్మ లక్ష్మి రాజు కిరణ్ మల్లేష్ గౌడ్ అనిల్ కుమార్ తుమ్మ రామకృష్ణ తుమ్మ కురుమయ్య మైకేల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు పై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ఐ కె.పి. ఏ.పి.ఎం.లు, సి సి.లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మానిటరింగ్ అధికారులు ,కార్యదర్శులు, పాయింట్ ఇంచార్జిలు వ్యవసాయ శాఖ ఏ.డి.లు,ఏ.ఈ.ఓ.లు, ఏ.ఓ.లు,రైస్ మిల్లర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు కొనుగోలు ప్రక్రియలో చేపట్ట వలసిన జాగ్రత్తలు, సూచనలు ఆయా శాఖల అధికారులు తెలిపిన విధంగా తప్పని సరి పాటించాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో నీడ కల్పించేలా టెంట్,త్రాగు నీరు,కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు జిల్లాకు 45 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లు వారం రోజుల్లో రానున్నాయని తెలిపారు. రైతులు ఆరబోసి తాలు, లేకుండా నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం తీసుకువచ్చేలా నాణ్యతా ప్రమాణాల గురించి వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు,నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం ను మాత్రమే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా రైతులకు నాణ్యత ప్రమాణాలు తేమ శాతం ఉన్న ధాన్యం కు సీనియారిటీ ప్రకారం టోకెన్ లు జారీ చేయాలని ఆదేశించారు .ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు కొనుగోలు పత్రం జారీ చేయాలని, కొనుగోలు పత్రం తీసుకున్న రైతులు ఎట్టి పరిస్థితుల్లో మిల్లర్ వద్ద కు వెళ్లవద్దని తెలిపారు. కొనుగోలు పత్రంలో సూచించిన విధంగా మాత్రమే ధాన్యం ఆలస్యం చేయకుండా మిల్లర్‌లు దిగుమతి చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సీజన్ పూర్తి అయ్యే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో కొనుగోళ్లు ఎటువంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులపై రైతులకు వ్యవసాయ అధికారులు తెలియ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షం లో ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకు వచ్చిన వెంటనే ఓ.పి.ఎం.ఎస్.లో రైతు వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. హార్వెస్టర్ యజమానులతో సమావేశం జరిపి వారికి ఆర్.పి.ఎం 18 నుండి 19 వరకు ఉండేలా,ఇతర సూచనలు తెలుపాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు పాల్పడిన,నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా సహకార అధికారి శంకరాచారి,పౌర సరఫరాల సంస్థ డి. ఎం.రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్,జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు వర్సిటీ పరిశోధనలకు నాంది - వీసీ ప్రో శ్రీనివాస్ - నీటిపై ఆక్సీకరణ కారకాలపై పేటెంట్



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** శుక్రవారం డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ పాలమూరు యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ వారి పీ హెచ్డీ విద్యార్థి శ్రీనివాస్ మరియు ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ అధ్యాపకుడు డాక్టర్ పండుగ రామరాజు ముగ్గురూ సంయుక్తంగా చేపట్టిన పరిశోధనల ఫలితంగా నీటిలో ఆక్సీకరణం చేసే మరియు పునర్వినియోగం చేయబడే ఆక్సీకరణ కారకాలను తయారు చేయడం ద్వారా పేటెంట్ పబ్లికేషన్ పొందడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు.పియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు వీరిని అభినందించారు. ఆవిష్కరణలు రసాయన శాస్త్రంలో పర్యావరణహితంగా ఆక్సీకరణ చర్యలు జరుపుటకు కొత్త నాంది అని, ఈ ఆక్సీకరణ కారకాలు మెడిసినల్ కెమిస్ట్రీలో ఔషధాలను చాలా తక్కువ వ్యయంతో తయారు చేయడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మరిన్ని ఆవిష్కరణలకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు, అధ్యాపకులు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెనూ ప్రమాణాలను పాటించాలి

### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల,సూర్య న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనపథకం లక్ష్యం సిద్ధించేవిధంగా ప్రభుత్వ నిభందనాలను పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అవుసలికుంట పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ రికార్డులను పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని పరిశీలించి తగు సూచనలను చేశారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పట్ల ఆసక్తి పెంచుకుని రాణిస్తారని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకొని వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా చూడాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## భువనగిరి బయలుదేరిన వాలీ బాల్ జట్టు



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్యన్యూస్:** ఎస్‌జిఎఫ్ అండర్ 19 వాలీబాల్ బాలుర జట్టు యాదాద్రి భువనగిరి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు బయలు చేరిందని జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి డా శారదా భాయి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈరోజు నుండి 25 నుండి 27 వరకు జరగబోయే వాలీ బాల్ పోటీలో బాలుర జట్టు పాల్గొంటుందని తెలిపారు.రాష్ట్రస్థాయిలో పాలమూరు జిల్లా ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలవాలని డీ వై ఎస్ ఓ శ్రీనివాస్ తెలిపారు.

## విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన

**మాగనూర్ సూర్యన్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మన్నన్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అదేవిధంగా డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర ,విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్‌కు పంపించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించండి

### - జాతీయ షెడ్యూల్ కమిషన్ హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం అందజేత



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** శుక్రవారం హైదరాబాదులో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను వారి కార్యాలయంలో రామావత్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన లంబాడి ఎరుకుల చెంచు ప్రజలకు విద్య, వైద్యం, ఉద్యోగం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలపై మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని మహబూబ్నగర్ జిల్లా పర్యటనకు రావాలని వారికి పలుసమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. మహబూబ్‌నగర్‌లోని గిరిజన సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వివిధ ఆందోళనలను ప్రస్తావించింది. వాటిలో భూమి అన్యాక్రాంతం ,నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ మరియు విద్య అందుబాటులో లేకపోవడం ,ఆదివాసి గిరిజన విద్యార్థులకు ఎస్టీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయుట గురించి, ఎస్సీ ఎస్టీ చట్టపరిధులైన బాధితులకు నష్టపరిహారాన్ని అందించడం పై మరియు ప్రభుత్వ కార్యక్రమాలలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.గిరిజన జనాభా యొక్క సమస్యలపై దృష్టి సారించడానికి మరియు సంబంధిత వాటాదారుల మధ్య అర్థవంతమైన చర్చలకు మార్గం సుగమం చేయాలని కమీషనర్ తో కోరారు.జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు మహబూబ్నగర్ పర్యటనకు వచ్చి మహబూబ్‌నగర్‌లోని గిరిజన సమాజం ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడుతుందని ప్రతినిధి బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాతో జివిఎస్ఎస్ మరియు గిరిజనసేవా సంఘం కమిటీసభ్యులతో మాట్లాడుతూ తప్పకుండా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత జిల్లా అధికారులతో ప్రజాప్రతినిధులతో తప్పకుండా సమావేశం ఏర్పాటు చేసి కమిషన్ తరపున న్యాయమైన హక్కుల కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారని సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రామావత్ రవి రాథోడ్ అధ్యక్షులు గిరిజన విద్యార్థి సేవా సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీ, మహబూబ్నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు ఆంగోత్ గోవింద్ నాయక్, బీజేపీ ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి కే సురేందర్ నాయక్, ఎస్టిమోర్చ సోషల్ మీడియా సభ్యులు శంకర్ నాయక్, జిల్లా గిరిజన సేవా సంఘం సభ్యులు రామావాత్ బిచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే రాజ్యాధికారం

### - రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షులు మాజీఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్



**గద్వాల్ ప్రతినిధి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కాలని అలంపూర్ జోగులాంబ ఆలయం నుండి అదిలాబాద్ వరకు రథయాత్ర చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని హరిత హెటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ కళా సహకారం అవుతుందని అనుకుంటే ఒకే కుటుంబం తెలంగాణను లూటీ చేసిందని అన్నారు సరోనాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రజలు ఆ పార్టీని గద్దెని దింపి కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించగా కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఊరికి ఐదుగురు లూటీ దారులు తయారై దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం రక్షించుకోవాలంటే ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతతోనే సాధ్యమన్నారు ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమలలో స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం తేవాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉన్న 28 లక్షల మంది నిరుద్యోగులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారికి నైపుణ్య శిక్షణను ప్రభుత్వము ఇప్పించాలన్నారు. నిరుద్యోగులు సొంత పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వము ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి ఆదుకోవాలని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతోపాటు టిఆర్ఎల్‌డి రాష్ట్ర నాయకులు మల్లేష్ ముద్దం రిషబ్ జైన్ జానీ నరసింహారావు సుధాకర్ బుల్లెట్ వెంకన్న కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తాం

### - ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలుకపల్లి మండల పరిధిలోని ఆర్.జి.రెడ్డి జూనియర్ కళాశాల నూతన సభ్యత్వం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్.జి.రెడ్డి కళాశాల నూతన కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ గా పల్లవి, కో కన్వీనర్ గా శిరీష ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై 20 నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతు న్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులందివ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశమున ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు పల్లవి, శిరీష, రవి, సంతోష్, లక్ష్మి, ప్రసన్న, ప్రవీణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



**నవాబుపేట్ సూర్యన్యూస్:** వసతి గృహాలలో ఉంటూ చదువుకుంటున్న, విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం అందించాలని,అన్ని సౌకర్యాలు కల్పించాలని మండల ప్రత్యేక అధికారి సునీత ఆదేశించారు.మండల పరిధిలోని యన్మన్ గండ్లలో గల ప్రభుత్వ ఎస్సి బాలుర,బీసీ పాఠశాల బాలికల,బీసీ కళాశాల బాలికల వసతి గృహాలను శుక్రవారం ఆమె ఎంపీడీవో జయరాం నాయక్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహాలలో కల్పిస్తున్న వసతులు, భోజనం తదితర వాటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటగదిలను, వంటసామాన్లు భద్రపరిచే గదులను, విద్యార్థులు ఉంటున్న గదులను, స్నానాల గదులను, వసతి గృహాల పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆమె హాస్టల్ వార్డెన్లు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ల ఆఫీసర్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి,భారతి విద్యార్థులు ఉన్నారు.

## ఇండ్లు పనులను వేగవంతం చేయాలి

### - ఐజ ఎంపీడీవో భాస్కర్ యాదవ్



**ఐజ సూర్య న్యూస్ :** శుక్రవారం రోజున జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో భాస్కర్ యాదవ్ . గ్రామ.సెక్రెటరీ అనిల్ కుమార్ ఐజ ఐజ మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించని వారు ఉంటే వెంటనే ప్రారంభించాలని తెలిపారు.ఇండ్ల పనులు ప్రారంభం చేయనటువంటి లబ్ధిదారులకు అందించి అర్హులైన చిన్న తాండ్రపాడు లబ్ధిదారుడు తలారి శంకరన్న వాకిలి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఐజ మండలం అధ్యక్షులు బి మహేష్ నాయుడు లక్ష్మన్న నాయుడు నాగన్న నాయుడు వెంకట్ నాయుడు సాకలి కృష్ణ ప్రకాశం తాపీ మేస్త్రి రాములు తలారి శీను పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి ఎస్ కృష్ణారెడ్డి



**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల పరిధిలోని గడిమున్కన్ పల్లి ప్రథమికొన్నత పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో ఎంఈఓ ఎస్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ పరిశీలించడం జరిగింది. ఎస్ఏ - 1 పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థుల హాజరుశాతం పెంచాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని మరియు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ : సాయి లక్ష్మి



**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల కేంద్రం లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల అభివృద్ధి అధికారి సాయి లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, విద్యార్థులతో పాటు భోజనం చేశారు.ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, జిహెచ్ఎం సురేష్ ,మధ్యాహ్నం భోజనం ఇంచార్జ్ శంభులింగం, జూనియర్ అసిస్టెంట్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## మొగల్ మడ్కా ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన : ఎంఆర్జీ



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మొగల్ మడ్కా లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఆర్ఓ తిరుపతయ్య ఎండీఎం తనిఖీలో భాగంగా పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని, పురుగులు బియ్యం లో ఉంటే అలాంటి బియ్యాన్ని వాడరాదని, వాటిని గోదాముకు పంపించి, మంచి బియ్యాన్ని తెప్పించుకొని వంట చేపించాలని సూచించారు.స్టోర్ రూమ్, కిచెన్ షెడ్ , మధ్యాహ్న భోజనం టేస్టీ రిజిస్టర్ ,స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ఎచ్ ఎం నవ్యశ్రీ , మధ్యాహ్న భోజన ఇంచార్జీ ఉపాధ్యాయులు శశిధర్ , బణదయ్య , ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భారత పత్తి కార్పొరేషన్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు

### - స్థానిక ఎమ్మెల్యే, మార్కెట్ యార్డ్ చైర్మన్



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** పత్తి పంట సాగుచేసిన రైతుల నుంచి నేరుగా భారత పత్తి కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే విజయుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డ స్వామి తెలిపారు. శుక్రవారం అల్లంపూర్ చౌరస్తా లోని 44వ జాతీయ రహదారి మీదుగా వరసిద్ధి వినాయక కాటన్ మిల్లులో సీసీఐ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డ స్వామి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారీ వర్షాల వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని. సి సి ఐ రైతులపై పత్తి కొనుగోలు లో నిబంధనలు తొలగించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన గిట్టుబాటు ధర ప్రకారం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారి కోరారు. పత్తి తేమశాతం 8 నుంచి 12 వరకు ఉండేటట్లు చూడాలని అధికారులు పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల అనుమతులతో ప్రతి రైతు నుంచి పత్తిని కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ జిల్లా అధికారి పుష్పతమ్మ మార్కెట్ కార్యదర్శి ఎల్ల స్వామి. మార్కెట్ కమిటీ ఉపా అధ్యక్షులు కుమారు డైరెక్టర్లు ఎమ్మెల్యే అనుచరులు అభిమానులు పార్టీ కార్యకర్తలు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు - సామాజిక అంశాలపై అవగాహన సదస్సు



**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా జమ్మిచేడు గ్రామంలో ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాలలో అందిస్తున్న సేవలు మహిళలకు గల చట్టాలు, లింగ సమానత్వం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాల నిర్మూలన, టోల్ ఫ్రీ నెంబర్ల ప్రాధాన్యత గురించి వివరించారు. ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ అనురాధ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని, మహిళలు అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ పౌల్, అంగన్వాడీ టీచర్లు, ఫౌండేషన్ హెల్త్ వర్కర్లు, జోగినిలు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు విషయంలో రైతులు ఈ జాగ్రత్తలు పాటించండి

### - జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి జగ్గు నాయక్



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గునాయక్ రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు కపాసి కిసాన్ యాప్ గురించి వరి కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం తెలియజేసిన నిబంధనల గురించి సమగ్ర అవగాహన కల్పించారు. కపాసి కిసాన్ యాప్ యొక్క వినియోగం, ప్రయోజనాలు, నమోదు ప్రక్రియ గురించి రైతులకు వివరించారు. ఈయాప్ రైతులకు సాంకేతికతను చేరువ చేయడంలో వ్యవసాయ సమాచారాన్ని సులభంగా పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. వరి కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం విధించిన తాజా నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు కేంద్రాల వద్ద పాటించాల్సిన పద్ధతులు ధర గురించి స్పష్టతనిచ్చారు. రైతులు ఈ నిబంధనలను తప్పక పాటించాలని, తద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) ఈ సమాచారాన్ని ప్రతి రైతుకూ చేరేలా కృషి చేయాలని, నిబంధనల అమలులో చురుకుగా పాల్గొనాలని జగ్గు నాయక్ ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయంలో కొత్త పద్ధతులను అనుసరించడానికి, సాంకేతికతను ఉపయోగించడానికి ధాన్యం విక్రయాలలో స్పష్టత పొందడానికి వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అయిజ ఏవో, కే జనార్ధన్ అన్ని గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులురైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణ యువతను చైతన్యపరచాలి

### - ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా కె.ప్రవీణ



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** శుక్రవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల సమావేశం పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ ఆఫీసులో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే ప్రవీణ ,పిజి కాలేజ్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ డాక్టర్ ఎం కృష్ణయ్య పాల్గొని సలహాలు సూచనలు చేసినారు. ఎన్ఎస్ఎస్ రెగ్యులర్ యాక్టివిటీస్, స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని అలాగే జాతీయ మరియు అంతర్జాతీయ రోజులలో ప్రతేకంగా ప్రోగ్రామ్స్ నిర్వహించాలని సూచించారు. ప్రతేక శిబిరం నిర్వహిస్తున్న గ్రామాలలో బాల్య వివాహాల నిర్ములన, బడికి రాని పిల్లల గుర్తించి బడిలో చేర్పించటం, మూఢనమ్మకాలపై అవగాహన, ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా సెల్ఫోన్ ద్వారా డబ్బులు పోగొట్టుకున్నటువంటి నిరక్షరాశులయినటువంటి గ్రామీణులను చైతన్య పరచడం వంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోగ్రామ్ అధికారులు , డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ ఎం గాలెన్న, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ ఎస్ రవికుమార్, డాక్టర్ శివకుమార్ సింగ్,పాల్గొన్నారు.

## గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలి

### - హిందూ వాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్ గౌడ్



**ధన్వాడ సూర్యన్యూస్:** తెలంగాణలో విచ్చలవిడిగా కొనసాగుతున్న గోస్మగ్లింగ్ జంతువుల అక్రమ రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవరించాలని హిందూ వాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్ గౌడ్ అన్నారు రాష్ట్రంలో గో హత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలని కోరారు బుధవారం ఘట్కేసర్ దగ్గర గోరక్షకుడు పై కాల్పులకు తెగబడిన ఇబ్రహీం అతడి ముఠాపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు అదేవిధంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అత్యంత క్రూరంగా హత్య చేసిన సమయంలో స్పందించని మానవ హక్కులు ఉగ్రవాదులకు తగురీతిలో జవాబు ఇచ్చినప్పుడు స్పందించడం అత్యంత దారుణమని ఆయన అన్నారు నేరస్తులకు ప్రోత్సహం లభించేలా మానవ హక్కులు మాట్లాడం చూస్తుంటే అంతకులకు ఆయుధాలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఉందని ఎద్దేవా చేశారు పోలీసుల ప్రాణాలకు విలువ లేదా అని మానవ హక్కులను ఆయన ప్రశ్నించారు నిజాంబాద్ నగరంలో ప్రమోద్ కానిస్టేబుల్ ను అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు మానవ హక్కులు ఎక్కడ వెళ్లాయి అని ఆయన ప్రశ్నించాడు.

## కపాస్ కిసాన్‌యాప్‌పై అవగాహన కార్యక్రమం



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ మరియు రెవిన్యూ సిబ్బంది కలిసి రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని, స్లాట్ బుకింగ్, మద్దతు ధర (ఎంఎస్పీ )లో పంటలను మధ్యవర్తులు లేకుండా సులభంగా విక్రయించడం వంటి ముఖ్య సూచనలను తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా రైతులు తమ పత్తి అమ్ముకునే తేదీ, మిల్లును ముందస్తుగా నిర్ధారించుకుని, వ్యవధి అనుసారంగా జిన్నింగ్ మిల్లు దగ్గర రద్ధి తగ్గించి సమయం వృధా కాకుండా ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు జరుగుతుందన్నారు. ఈ కార్యమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు మరియు జీపీఓలు పాల్గొన్నారు.

## ధన్వాడ పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల



**ధన్వాడ సూర్య న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో నీరటి నర్సిములు నాయుడు ముది రాజ్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో రెండు లక్షల 18 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. చిట్టెం మాధవరెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు, సదాశివరెడ్డి నారాయణపేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు, అల్లగడ్డ కాంత్ కుమార్ జిల్లా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మరియు బ్రహ్మానందం ధన్వాడ మండల ప్రత్యేక అధికారి చేతులమీదుగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎన్ సింధుజ తాసిల్దార్ ధన్వాడ, వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీడీవో ధన్వాడ జట్రం లక్ష్మయ్య గౌడ్ నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, వర్ధన్ ఫీల్డ్ ఆఫీసర్, అనిల్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్, గుండ్లకుంట నర్సింలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి ధన్వాడ, శ్రీనివాసరావు సెక్రటరీ ధన్వాడ, సంద లక్ష్మయ్య, సంద బాల్ రాజు, గువ్వలపల్లి వెంకట రాములు, టప్ప భాస్కర్, నీరటి అశోక్ కుమార్ నీరటి బాబా, ఎద్దుల రాఘవేందర్ పటేల్ రాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన - వ్యాస రచన పోటీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా నారాయ ణపేట జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్, కళాశాలలో టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ నివారణలో పోలీసు%శ్రీ%లు విద్యార్థుల పాత్ర మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదిగా కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**ధన్వాడ సూర్య న్యూస్ :** ఈరోజు మధ్యాహ్నం 1-00 గంటలకు కల్యాణలక్ష్మి ఏ శాదిముబరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమము నారాయణపేట శాసనసభ్యులు చిట్టెం పర్ణిక రెడ్డి చెక్కుల పంపిణీ తహశీల్దార్ కార్యాలయం ధన్వాడ మండలం హల్ నందు జరుగును. కావున లబ్ధిదారులు సమయానికి వచ్చి చెక్కులు తీసుకుపోవాల్సిందిగా ధన్వాడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోనెల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**గండీడ్ మేజర్ న్యూస్:** పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలో 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జంగంరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, రెడ్డిపల్లి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణం కోసం భూమి పూజ, వెన్నచేడ్ మోడల్ స్కూల్లో ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పేదలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నరసింహారావు,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,హౌసింగ్ డి ఈ పుష్పలత, సూపరిండెంట్ హరిచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, బిసి సెల్ అధ్యక్షులు శంకరయ్య,వెంకన్న గౌడ్, పులిందర్ రెడ్డి, కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఐమావతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య,వెంకటేష్, నర్సింలు, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, హనుమంతు,పాలమూరు ఆంజనేయులు, కృష్ణయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు లేని గ్రామాలుగా మార్చాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లాలోని గ్రామాలను బాల్య వివాహ రహితంగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, అన్ని లైన్ శాఖలతో కన్వర్జెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెవిన్యూపంచాయతీ రాజ్‌పోలీసు శాఖతో పాటు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్, ఐసిపిఎస్, డిహెచ్‌ఈడబ్ల్యూ, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల ఉద్యోగులు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల్యవివాహాలను పూర్తిగా నివారించాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలోని మద్దూరు, దామరగిద్ద ధన్వాడ, మరికల్, ఊట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాల్లో నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలను ఆయా మండలాల అంగన్ వాడీ సూపర్ వైర్ల ను అడిగి, ప్రస్తుతం ఆయా కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకరిద్దరు సూపర్ వైజర్లు తమ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పూర్తిగా చెప్పక పోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమావేశాలకు వచ్చేటప్పుడు అన్ని వివరాలతో రావాలని, ఏదో కాలక్షేపానికి వచ్చినట్లు వస్తే ఎలా అని నిలదీశారు. కొన్ని మండలాలలో ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేయక పోవడం పై ఆయా పోలీసు అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. సూపర్ వైజర్లు సరైన సమాచారం ఇవ్వకుండా, సరైన పేర్లు రాయకుండా ఫిర్యాదు చేస్తున్నారని, అన్ని వివరాలతో ఫిర్యాదు చేయాలని సూచిస్తే మళ్ళీ పోలీసు స్టేషన్ కు రావడం లేదని ఒకరిద్దరు పోలీసు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని, ఏదో ఒక శాఖ అధికారులు పని చేస్తే సరిపోదని, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులందరూ కలిసి పని చేస్తేనే సాధ్యం అవుతుందని ఆమె సూచించారు. బాల్య వివాహాల పై మండల స్థాయిలో పోలీసు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుతో పాటు జిల్లా కేంద్రంలో ఉండే డీఎస్పీ దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్లకు సూచించారు. కాగా అంతకు ముందు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ గ్రామ, మండల సాయి కమిటీలు తమ తమ పరిధిలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 27 నుంచి 30 వరకు అన్ని మండల కేంద్రాల్లో మండల స్థాయి సమావేశాలు ఏర్పాటుచేసి ఆయా సమావేశాల్లో పూజారులు, సప్లయర్స్, ఫంక్షన్ హాల్ యజమానులు, ఫోటో గ్రాఫర్‌లు, సౌండ్ సిస్టమ్ వాళ్ళను పాల్గొనేలా చేయాలన్నారు. బాల్య వివాహాలను చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయా సమావేశాల్లో వారికి తెలియజేయాలని ఆయన చెప్పారు. అలాగే ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని గ్రామాలలో గ్రామ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. డీడబ్ల్యూఓ శాఖ తరపున విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో గుర్తించిన కొన్ని హాట్‌స్పాట్‌ల పై అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు స్టేషన్‌ల వారీగా గత 2023 నుంచి 2025 వరకు నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలు, వాటి పురోగతిని క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, ఆర్డీఓ రామచంద్రనాయక్, డిసిపివో కరిష్మా, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీలు, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, ఐసిపిఎస్, చైల్డ్‌హెల్ప్ లైన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ సోలార్ విలేజ్‌గా మరికల్ ఎంపిక



**మరికల్ సూర్య న్యూస్:** సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన (%ూామీా+ వీడ్%) పథకం కింద మోడల్ సోలార్ విలేజ్‌గా నారాయణపేట జిల్లాలోని మరికల్ ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మోడల్ సోలార్ విలేజ్ - %ూామీా+:వీడ్%- మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో మరికల్ ను మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం దేశంలోని ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందనీ మార్గదర్శకాల ప్రకారం ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగిన రెవెన్యూ గ్రామం (తాజా జనాభా లెక్కల ప్రకారం) అయి ఉండాలన్నారు. నారాయణపేట జిల్లాలో %వీచీ=జు% మార్గదర్శకాల ప్రకారం 5000 కంటే ఎక్కువ జనాభా ఉన్న జిల్లాలోని 9 గ్రామాలు పోటీకి అర్హత పొందగా,పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో మొత్తం పంపిణీ చేయబడిన సౌర సామర్థ్యాన్ని అంచనా వేసి అన్ని అభ్యర్థుల గ్రామాలలో మరికల్ గ్రామం మండలం దాని సరిహద్దులలో గరిష్టంగా పంపిణీ చేయబడిన సౌర సామర్థ్యాన్ని సాధించడంతో జిల్లాలోని మోడల్ సోలార్ గ్రామం కింద మరికల్ ఎంపిక చేయబడిందని కలెక్టర్ వెల్లడించారు. మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ కింద ఎంపిక చేయబడిన మరికల్ గ్రామం మండలాన్ని %ణవీ/ు+=జుణజూ% మరియు %వాజు/ు+ళ్వాణజూ% తనిఖీ చేయాలనీ, మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ మార్గదర్శకాల ప్రకారం గ్రామాన్ని సౌరశక్తితో కూడిన గ్రామంగా మార్చడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (%ణ్యూ=%)ను తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డిపిఆర్ ఆమోదం పొందిన ఒక సంవత్సరం లోపు ప్రాజెక్టులు పూర్తిగా అమలు అయ్యేలా చూసుకోవడానికి జిల్లా స్థాయి కమిటీ క్రమం తప్పకుండా డిపిఆర్ అమలును పర్యవేక్షిస్తుందనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, ఎల్ డి ఎం విజయ్ కుమార్, రెడ్ కో డీ ఎం మనోహర్ రెడ్డి, ట్రాన్స్ కో డి. ఈ. నరసింహ రెడ్డి, డిపిఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 13 లోగా పది పరీక్షల రుసుము చెల్లించండి - డిఈఓ

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మార్చి 2026 లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ విద్యార్థులు పరీక్ష రుసుము నవంబర్ 13 లోగా చెల్లించాలని మహబూబ్ నగర్ జిల్లా విద్యా శాఖాధికారి ఎ.ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రుసుము రూ 125ను ఆన్లైన్ ద్వారా 13 నవంబర్ లోపల విద్యార్థులు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలి. 14 నవంబర్ లోగా ఆన్లైన్ లో ఫీజు చెల్లించి 18 న జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని డి ఈ ఓ తెలియజేసారు.

## బాల్యవివాహాలకు దగ్గరగా ఉన్న కుటుంబాలకు కౌన్సిలింగ్

### బాల్యవివాహాలు చేయరాదు.

### పంచాయతీ కార్యదర్శి అమరేందర్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని గోలగూడం గ్రామంలో శుక్రవారం కోనేరు స్వచ్ఛంద సంస్థ. మరియు శిశు సంక్షేమ శాఖ. ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పంచాయితీ కార్యదర్శి అమరేందర్ అన్నారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలురకు, వివాహాలు చేయడం చట్టరీత్య నేరం. అందుకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది. బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రతి ఒక్కరు కూడా వివాహాలు జరగకుండా వాటిని నివారించేందుకు కృషి చేయాలని సూచించారు. బాల్య వివాహాలు దగ్గరగా ఉన్న కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అమరేందర్. అంగన్వాడి టీచర్ విద్యావతము, కోనేరు ఎన్జీవో. ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్, కమ్యూనిటీ మొబిలైజర్ కల్పన. రాములు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కపాస్ కిసాన్ పై అవగాహన



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. రైతులు కపాస్ కిసాన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునే విధానం గురించి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఫోన్ నెంబర్ అప్డేషన్ గురించి చెప్పడం జరిగింది. పత్తి పంట వేసిన ప్రతి రైతు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. పత్తి రైతులు వారి ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నెంబర్ ను సంబంధిత ఏఈఓ ని సంప్రదించి సరిచూసుకోవాలి, రైతు యొక్క మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే యాప్ లో ఓటిపి రాదు, కావున రైతులు మీ మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేయించుకోవాలి. పత్తి రైతులు సీసీఐ ద్వారా పత్తిని మిల్లుల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి. ఈ అవగాహన కార్యక్రమాలలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, తాసిల్దార్ సింధుజ , మండల వ్యవసాయ అధికారి ,వ్యవసాయ విస్తరణ అధికారులు , పంచాయతీ సెక్రటరీలు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ అర్ శ్రీనివాస్ ముదిరాజ్, జిపిఓలు , ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాకు గురై 8 పాడి గేదెలు మృతి

### బాధితులను పరామర్శించిన డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి





**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో విద్యుత్ షాక్ గురై 8 పాడి గేదెలు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు గ్రామానికి చెందిన వారు 25 గేదెలను మేపుకొని తిరిగి వస్తుండగా గేదలు చెరువులో ఈతపడుతూ వస్తూ 17 గేదెలు ఒడ్డుకు చేరుకోగా 8 గేదెలు కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితులు తెలిపారు చెరువు కట్ట దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫారం స్టే వైరు ఉండటంతో ఆ వైరు కు విద్యుత్ సరఫరా కావడంతో గేదెలు షాక్ గురైనట్లు గుర్తించారు గ్రామానికి చెందిన మద్దెల గొల్ల మల్లయ్య కు చెందినవి 6 గేద లు భాస్కర్ రెడ్డి రెండు గేదెలు మృతి చెందాయని వీటి విలువ దాదాపు ఆరు లక్షలు ఉంటుందని బాధితులు వాపోయారు ఈ విషయం తెలుసుకున్న ఏఐపీసీ నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వెళ్లి బాధితులు మల్లయ్య భాస్కర్ రెడ్డి పరామర్శించారు ఈ విషయాన్ని వెటర్నరీ డాక్టర్ తాసిల్దార్ తిలక్ రెడ్డి విద్యుత్ ఉన్నతాధికారతో మాట్లాడి బాధితులకు నష్టాన్ని వివరించి ప్రభుత్వం తరపున పాడి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జిల్లాల ప్రవీణ్ రెడ్డి వనపర్తి జిల్లా ఎఐ పిసి ఉపాధ్యక్షులు నాగర్జున వనపర్తి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎతం చరణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల వెంకటేష్ ఎత్తం రవి పర్వతాలు తదితరులున్నారు.

## రోడ్డుకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు



**వెల్దండ సూర్యన్యూస్:** రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు వేపుగా పెరగడంతో. మండల పరిధిలోని. కుప్పగండ్ల. గొల్లోనిపల్లి. బీటీ రోడ్డు లో. శుక్రవారం. కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో. జెసిబి సాయంతో తనసొంత ఖర్చులతో కంపచెట్లను తొలగించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ వాహనదారులకు రాకపోకలకు. బాటసార్లకు. ఇబ్బందులు గురవుతుండడంతో ఆయన రోడ్డుకు వేపుగా ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో మరణించిన వారికి ఘన నివాళులు: బి ఆర్ ఎస్ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



**గద్వాల సూర్య న్యూస్ :** హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు దగ్గర ప్రమాదానికి గురైన ఘటనలో 21 మందికిపైగా ప్రయాణికులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని బి ఆర్ ఎస్ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. బస్సు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ కఠినమైన చర్యలు తీసుకువాలి అని అన్నారు.

## డీసీఎం ఢీకొట్టడంతో ఆటోలోఉన్న తల్లి, కూతురికి స్వల్ప గాయాలు





**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గేట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన,రోడ్డు ప్రమాదంలో తల్లి, కూతురికి స్వల్ప గాయాలు అయ్యాయి.వివరాల ప్రకారం తాండూర్ నుండి మహబూబ్‌నగర్ వైపు వెళు ్తన్న ఆర్టీసీ బస్సు బస్టాండ్‌లోకి మలుపు తీసుకునే సమయంలో వెనుకనుంచి అతివేగంగా వచ్చిన డీసీఎం బస్సు ఢీకొట్టింది.ఆ తరువాత డీసీఎం ముందున్న ఆగిఉన్న ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న కుల్కచర్ల మండలం బొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంజమ్మ అనే మహిళ,ఆమె కూతురు కిందపడటంతో స్వల్ప గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు వారిని రక్షించి పోలీసులకు సమాచారం అందించగా,వెంటనే పోలీసులు చేరుకొని డీసీఎం, ఆటో,ఆర్టీసీ బస్సును పరిశీలించారు.ప్రమాదానికి డీసీఎం అతివేగమే కారణమని గాయపడిన తల్లి,కూతురి పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు.

## డ్రగ్స్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దు

### -ఎస్సై ఎస్ఎం. నవీద్



**కృష్ణ సూర్య న్యూస్ :** మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటుపడి విద్యార్థులు బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై ఎస్ఎం నవీద్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సై ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల తలెత్తే పరిణామాలు,అనార్థాల గురించి వివరించారు. విద్యార్థులు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనానికి అరికట్ట దిశగా అవగాహన ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలువాటుపడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, వాటి బారిన పడకుండా జాగ్రత్తలు వహించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలన్నారు. అదేవిధంగా డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర , మాదక ద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండాలనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించనున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు రాఘవేంద్ర , అనిల్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కనిమూల గణపతి ఆశ్రమంలో అయ్యప్ప స్వాముల మాలాధారణ.





**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కనిమూల గణపతి ఆశ్రమంలో శుక్రవారం స్వాములు అయ్యప్ప మాలదరణ చేపట్టారు. ఉదయం అయ్యప్ప స్వామి అభిషేకాలు, పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గురు స్వాములు ప్రమోద్ గురుస్వామి, మహేష్ గురు స్వామి, శీను స్వామి, శివ స్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. స్వాములు అయ్యప్ప మాల ధరించి స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామిని స్మరించుకున్నారు.

## కురుమూర్తి స్వామికి స్వయంగా పట్టు వస్త్రాన్ని నేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాక బాలనారాయణ



**కొత్తకోట రూరల్ సూర్య:** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రజాదరణ కలిగినటువంటి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన టువంటిది కురుమూర్తి స్వామి జాతర. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ జాతరలో ఉద్దాల ఉత్సవం చాలా గొప్పగా ఆర్భాటంగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో తొలి ఘట్టం స్వామివారి ఆభరణాలు, పట్టు వస్త్రాలు అలంకరణ. అందులో భాగంగా స్వామివారికి అమరచింత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పట్టు వస్త్రాలు నేసి స్వామివారికి ఊరేగింపుగా తీసుకువెళ్లి అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామివారికి అలంకరించే శేష వస్త్రాన్ని అమరచింత పద్మశాలీ సంఘం సభ్యులతో కలిసి పద్మశాలి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సాక బాలనారాయణ స్వయంగా మగ్గంపై కూర్చుని నేశారు.ఇట్టి వస్త్రాలను స్వామివారి ఆభరణాలతో పాటుగా ఈ ఆదివారం స్వామివారికి అలంకరిస్తారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటికి పునాది పూజ చేసిన అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు, మండల పార్టీ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న



**ఐజ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా నిన్న ఐజ మండలం ఈడిగోని పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాధమ్మ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు మరియు మండల పార్టీ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసి నిర్మాణాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడెసాబ్,తాయప్ప,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు : ఎస్సై పి. రమేష్



**నర్వ సూర్య న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (%ఖ+దీఎ%) లో ఎస్సై పి రమేష్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అని అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని ఎస్సై రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం సూర్య:** మదనపురం మండలం నర్సింగపురం గ్రామానికి చెందిన బడుగుల బాలకృష్ణ భార్య నాగమ్మ ఈ నెలలో క్రితం నుండి అనారోగ్యానికి గురైంది నాగమ్మకు గుండెకు సంబంధింత చికిత్స కొరకు నిమ్స్ ఆస్పత్రికి సీఎం సహాయనిధి ద్వారా 2 లక్షల, 50000 వేల రూపాయల ఎల్ఓసి కాపీనిని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి. ఆపద సమయంలో పేద కుటుంబానికి సహాయం చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి నాగమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాన్ రావు, మాజీ సర్పంచ్ బిట్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లక్ష 25 వేల ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్:** శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె.టి దొడ్డి మండల పరిధి లోని సుల్తానా పురం గ్రామానికి చెందిన సిద్ధప్ప గౌడ్ తండ్రి పెద్ద బాదేన్న గౌడ్ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 25వేలు రూపాయల ఎల్ఓసి లెటర్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, వీరేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు



**ఊట్కూర్ సూర్యన్యూస్:** గురువారం తెల్లవారు జామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై ఊట్కూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పెద్దపొర్ల గ్రామానికి చెందిన కొత్తగుడిసే అరుణ్ కుమార్ (21), తండ్రి నర్సిములు అనే వ్యక్తి నాగిరెడ్డిపల్లి వాగు నుండి దొంగతనంగా ఇసుక నింపుకొని పెద్దపొర్ల గ్రామానికి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నాగిరెడ్డిపల్లి శివారులో పోలీసులు ఆ ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా, ఇసుక రవాణా చేయడానికి ఎలాంటి అనుమతులు లేవని గుర్తించారు. అనంతరం ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని ఊట్కూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఊట్కూర్ ఎస్సై వి.రమేష్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి



**కల్వకుర్తి సూర్య న్యూస్:** హైదరాబాద్ గచ్చిబౌలికి కల్వకుర్తి నుండి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిణి కి మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేసే ఉద్యోగులు, ప్రతిరోజూ వివిధ రకాల పనుల కోసం గచ్చిబౌలికి వెళ్ళే ప్రయాణికులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ప్రయాణికులకు తగిన బస్సు సర్వీసులు లేకపోవడంతో ఉద్యోగులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతు నానా ఇబ్బందులూ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గచ్చిబౌలి హైదరాబాద్‌లో ప్రముఖ ఐటీ, విద్యా కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, రవాణా సౌకర్యాలు మాత్రం ఆ స్థాయిలో లేవని గోవింద్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు తక్షణమే బస్సులు నడపాలని ఆయన కోరారు. వినతి ఇచ్చిన వారిలో ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు శివ జగదీశ్వర్, ప్రయాణికులు తదితరులు ఉన్నారు.

# శ్రీ కురుమయ్య స్వామి.. నీ కొండకు వస్తున్నామయ్యా..

### - 26న అలంకార ఉత్సవం, 28వ ఉద్దాల మహోత్సవం





**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** పాలమూరు పల్లెబిడ్డల ఇలవేల్పు.. పేదల తిరుపతిగా పేరుగాంచిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఈ బ్రహ్మోత్సవాలలో స్వామివారి కళ్యాణ మహోత్సవం, 26న స్వామివారికి అలంకరణ మహోత్సవం, ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన కార్తిక శుద్ధ సప్తమి రోజున జరిగే ఉద్దాల వేడుకలలో స్వామివారి పాదుకలను తాకి పరవశించేందుకు భక్తులు కురుమయ్య.. నీ కొండకు వస్తున్నామయ్యా అంటూ తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. స్వామివారి ఆలయ చరిత్ర : ఆకాశరాజు కూతురు పద్మావతి దేవిని శ్రీనివాసుడు వివాహమాడెందుకు తన అన్న గోవిందరాజును భరోసా పెట్టి కుబేరుడుతో అప్పుగా ధనం తీసుకుంటాడు. కొంతకాలమైనా స్వామివారు అప్పు చెల్లించకపోవడంతో కుబేరుడు స్వామివారిని అప్పు తీర్చాలని ఒత్తిడి తెస్తాడు. దీంతో తన మనసు కలత చెంది ఆయన ప్రతిరూపాన్ని అక్కడే వదిలి అర్ధరాత్రి ఎవ్వరికి చెప్పకుండా ఉత్తర దిశగా కాలినడకన పయనమై వస్తారు. పాలమూరు జిల్లా గుండాల జలపాతం వద్ద (కృష్ణా నదిలో) స్వామివారు స్నానం చేస్తారు. అప్పటివరకు తెలుపు రంగులో ప్రవహించే కృష్ణమ్మ స్వామి వారు స్నానం చేసిన తర్వాత ఏకంగా నీలి వర్ణంలో మారుతుంది. దీంతో ఆయన కృష్ణా అంటూ సంబోధిస్తారు. ఆయన పిలుపుతో సంతోషపడ్డ గంగాదేవి స్వామివారికి ప్రత్యక్షమై పాదాలుకందిపోకుండా పాదుకలను బహుకరిస్తుంది. (జాతరలో ఉద్దాల మహోత్సవం ప్రధాన ఘట్టం) అనంతరం నిర్మానుష్యంగా ఉన్న కురుమూర్తి ఏడుకొండలకు స్వామి వారు చేరుకొని సేద తీరుతారు. స్వామివారి జాడను తెలుసుకొంటూ పద్మావతి దేవి కురుమూర్తి కొండలకు చేరుకుంటుంది. తిరుమల కు రావాలని స్వామివారిని ప్రాధేయపడుతుంది. చివరికి స్వామిని ఒప్పించి తమ ఇద్దరి ప్రతిరూపాలను దేవరగట్టు కాంచన గుహలో వదిలి తిరుమలకు వెళ్తారని చరిత్ర చెబుతుంది. అందుకే శ్రీ కురుమూర్తి వాసుడిని ఏడుకొండల వెంకన్న ప్రతిరూపంగా భక్తులు కొలుస్తారు.

**26న అలంకారోత్సవం :** ఈ బ్రహ్మోత్సవాలలో స్వామివారికి ముక్కెర వంశపు రాజులు బహుకరించిన బంగారు ఆభరణాలను అలంకరించడం ఇక్కడ ఆనవాయితీ .ఈనెల 26న వనపర్తి జిల్లా ఆత్మకూర్ స్బిహెచ్ బ్యాంకులో ప్రత్యేక లాకర్ లో భద్రపరిచిన స్వామివారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోలీసు బందోబస్తు నడుమ కొత్తపల్లి, దుప్పల్లి మీదుగా పాలమూరు జిల్లా అమ్మాపూర్‌కు చేర్చుతారు. అక్కడ ముక్కెరవంశపు రాజవంశీయులు, సంస్థానాదిశులు రాజా సోం భూపాల్ స్వగృహంలో స్వామివారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ నుంచి కాలినడకన ఆభరణాలను శ్రీ కురుమూర్తి కొండకు చేరుస్తారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగుతుంది. బ్రహ్మోత్సవాలలో స్వామివారి సేవలు శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి నవంబర్ 7 వరకు కొనసాగులున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో శ్రీదేవి భూదేవి సమితుడైన శ్రీ కురుమూర్తి స్వామి వివిధ వాహన సేవలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. 25న గజవాహన సేవ 26న శ్రీ కురుమూర్తి స్వామి కి అలంకార మహోత్సవం రాత్రికి స్వామి వారు అశ్వవాహన సేవ పై ఊరేగుతారు 27న హనుమద్వహన సేవ 28న బ్రహ్మోత్సవాలు ప్రధాన ఘట్టమైన యుద్ధాల మహోత్సవం రాత్రికి శ్రీదేవి భూదేవి సమతుడైన స్వామి వారు గరుడ వాహన సేవ పై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. నవంబర్ 7 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి.

---

## నవంబర్‌లో షటిల్ కాక్ పోటీలు - ఎస్‌జిఎఫ్ కార్యదర్శి డాక్టర్ శారదా భాయి

### -అండర్-14 మరియు 17 విభాగంలో బాల బాలికలకు పోటీలు



**మహబూబ్‌నగర్ క్రీడలు సూర్యన్యూస్:** జిల్లా స్థాయిలో షటిల్ కాక్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఇంతవరకు కూడా పోటీలు నిర్వహించలేదు. జిల్లా స్థాయి పోటీలు కూడా నిర్వహించకపోవడం విచారకరం.అన్ని క్రీడలకు సాటిగా షటిల్ కాక్ పోటీల నిర్వహణలో జాప్యం ఎందుకో.షటిల్ కాక్ క్రీడల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించే భాద్యత వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకం.జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి డా శారదా భాయిని సూర్య పత్రిక విలేఖరి వివరణ కోరగా డా శారద స్పందిస్తూ, నవంబర్ రెండవ వారం లో ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ కాక్ పోటీలు నిర్వహిస్తామని మహబూబ్ నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి డాక్టర్ శారదాబాయి శుక్రవారం ఓ ప్రకటలో తెలిపారు. డా శారద వివరాలు తెలియజేస్తూ,పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,కళాశాల ప్రిన్సిపల్ అనుమతి పత్రం సమర్పించాలి అన్నారు.ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 మరియు అండర్ 17 సింగిల్ డబుల్స్ విభాగాల్లోపోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ ,నాగర్ కర్నూల్ ,వనపర్తి ,నారాయణపేట ,గద్వాల జిల్లాల ఎస్ జి ఎఫ్ కార్యదర్శుల పర్యవేక్షణ సూచన సలహాల మేరకు వారి ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో వచ్చే నెల రెండవ వారంలో షటిల్ కాక్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు .ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వయస్సు అండర్ 14 విభాగంలో ఆరు,ఏడు,ఎనిమిదవ తరగతుల విద్యార్థులకు అవకాశం ఉంటుందన్నారు.అండర్ 17 విభాగంలో తొమ్మిది.పదవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఉమ్మడి జిల్లా షటిల్ కాక్ పోటీలలో ప్రతిభకనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి లో నిర్వహించే పోటీలకు పంపిస్తామన్నారు.ప్రభుత్వప్రొసీడింగ్ ఆధారంగా సింగల్ మరియు డబుల్స్ విభాగంలో ఎంపికలు చేస్తామని తెలిపారు.

## బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కుచ్‌కుల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి గ్రామస్తులుకాకునూరు శ్రీనివాసులు బాధితకుటుంబాన్ని పరామర్శించారు, మృతుడు ఉయ్యాలవాడ గ్రామ సమీపంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే, ఆయనమృతిపట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు, మృతుడు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ గజా కంపెనీలో పనిచేస్తుండగా చనిపోయాడు, కంపెనీ మంజూరు చేసిన రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాజీ సర్పంచి గౌరేపల్లి సూర్య బాల గౌడ్ కృష్ణారావు గ్రామస్తులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757